క్లుప్తంగా

'పది' ఫలితాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థుల విజయ భేరి



జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ రోడ్డులోని సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల విజయభేరి మోగించారని ప్రధానోపాధ్యాయుడు జైమోన్ థామస్ అన్నారు. శుక్రవారం జీపీఏ ఫలితాల్లో పదికి పది సాధించిన నలుగురు విద్యార్థులు బి.దివ్య, కె.నగేష్, ఎల్.మౌర్య, వై.వరుణ్‌లను వారు అభినందించారు. అలాగే 108 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని, 13 మంది 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

భక్తి శ్రద్ధలతో రామహోమం

జనగామ రూరల్: పట్టణంలోని బాణాపురం హనుమాన్ ఆలయంలో శుక్రవారం హనుమాన్ మాలాధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో లోక కల్యాణార్థం రామహోమం నిర్వహించారు. వందమంది స్వాములకు పైగా హోమంలో పాల్గొని ప్రజలు సుఖంగా ఉండాలని పాడి పంటలు, ఆయూరారోగ్యాలతో ఉండాలని కోరుతూ యజ్ఞం చేశారు.

వేంకటేశ్వరాలయంలో..

చిల్పూరు: స్థానిక చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా హోమం కార్యక్రమం, మాస కల్యాణం నిర్వహించారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల మధ్య భక్తుల సమక్షంలో నిర్వహించారు.

వాటర్‌ప్లాంట్‌కు విరాళం

దేవరుప్పుల : మండల కేంద్రంలోని హైస్కూల్‌కు 1986–87 పదోతరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో రూ.40 వేలతో వాటర్‌ప్లాంట్‌కు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి సీహెచ్.ఉపేందర్ మాట్లాడుతూ ఓనమాలు నేర్పి ఉజ్వల భవిష్యత్ కోసం పునాదులు వేసిన పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థి ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

చేయూత

బచ్చన్నపేట : గంగాపూర్‌లో పేదింటి పెళ్లికి ఆర్థికసాయం అందించినట్లు సర్పంచ్ బందారం సుశీల తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన సఫాయి బందారం అయిలయ్య కూతురు వివాహానికి సర్పంచ్ సుశీల రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించగా, ఎడ్ల మధుసూదన్‌రెడ్డి పుస్తెమట్టెలను అందించారు. వారి వెంట ఉప సర్పంచ్ పిట్టల శ్రీహరి, వార్డు సభ్యులు భారతమ్మ, మహేందర్, నాయకులు జిల్లెల్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్, సాయికుమార్, కరుణాకర్, శివయ్య ఉన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

నర్మెట : హనుమాన్ మాలధారణ స్వాములు ఆదివారం మాల విరమణ చేయనున్న సందర్భంగా ఆగాపేటలో శుక్రవారం హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. శ్రీరామనామంతో వీధులన్ని మారుమోగాయి. కార్యక్రమంలో గరుస్వామి కోనేటి మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు దరావత్ రాజు, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అన్నదానం

బచ్చన్నపేట : హనుమాన్ మాలాధారులకు బీఆర్‌ఎస్ నాయకులు జిల్లా సందీప్ మండల కేంద్రంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వాములు దాదాపు 300 మంది వచ్చారు. మాజీ సర్పంచ్ గొల్లపల్లి ఆంజనేయులు, నాయకులు జిల్లా రాజేశ్వర్, దొంతుల చెంద్రమౌళి, రాజ్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

డిజిటల్ వాల్‌క్లాక్‌ల పంపిణీ

లింగాలఘణపురం: మండలంలోని క్లైం సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ మండల పరిషత్, పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలకు ఉచితంగా డిజిటల్ గడియారాలను శుక్రవారం అందజేశారు. సర్పంచ్ కుమారుడు తిప్పారపు గణేష్ జన్మదినం వాల్‌క్లాక్‌లను అందజేశారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలు, త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ పూల్ సింగ్‌చౌహాన్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. అనంతరం మండల కార్యదర్శి తోట రమేష్ మాట్లాడుతూ రోహిణి, మీనాక్షి పారాబాయిల్డ్ మిల్లులకు ధాన్యం తరలించాలని, వ్యవసాయ అధికారులు వెంటనే టోకెన్లు ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చింత జగదీష్, సముద్రాల రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

కొడకండ్ల : తమను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శుక్రవారం 15వ రోజుకు చేరుకొంది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరవధిక సమ్మెను కొనసాగించారు.

తీరనున్న తాగునీటి కష్టాలు

● ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



బచ్చన్నపేట : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

బచ్చన్నపేట : జనగామ నియోజకవర్గానికి సాగు, తాగునీటి కష్టాలు తీరి సమృద్ధిగా నీరు రానున్నట్లు అందుకు సీఎం అన్ని ప్రణాళికలు వేసి పనులను చేయించారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కొడవటూర్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వంతో ఎవ్వరూ బాధపడకూడదనే కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ నీల శైలజ, ఉప సర్పంచ్ అత్యూరి రమేష్, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సిరెడ్డి, అంజయ్య, కనుకయ్య, అశోక్, కరుణాకర్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నర్మెట: వృద్ధులకు, దృష్టిలోపం ఉన్న వారికి కంటి వెలుగు కార్యక్రమం వరప్రసాదమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని వెల్దండలో ఏర్పాటు చేసిన రెండో విడత కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, వైద్యాధికారిణి ఝాన్సీ, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి కార్మికుల వినతి

జనగామ: తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని శానిటేషన్ కార్మికులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్, అధ్యక్షుడు మునిగె కరుణాకర్ ఆధ్వర్యంలో కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్ల విషయమై అసెంబ్లీలో మాట్లాడుతానని అన్నారు. పానుగంటి ప్రవీణ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయడంతో పాటు అర్హులకు డబుల్ బెడ్రూం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమున, వైస్ చైర్మన మేకల రాంప్రసాద్, కౌన్సిల్లర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కల్తీ కాదు.. ఫోర్టిఫైడ్ రైస్

● ఆందోళన వద్దు..పౌష్టికమైన ఆహారం
● స్పందించిన సివిల్ సప్లయీస్ డీఎస్‌ఓ

సాక్షి ఎఫెక్ట్..



లింగాలఘణపురం: రేషన్ బియ్యం నీటిలో తేలియాడే బియ్యం కల్తీగా భావించి ప్రజలు ఆందోళన చెందుతున్న విషయంపై ఈ నెల 12న బియ్యం ఇలా... తినేదేలా..? అనే శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి సివిల్ సప్లయ్ డీఎస్‌ఓ రోజరాణి స్పందించారు. అవీ కల్తీ బియ్యం కాదని ఫోర్టిఫైడ్ బియ్యం అని ప్రజలు ఆందోళన చెందవద్దని ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే పంపిణీ చేసిన ఈ బియ్యాన్ని ఈ నెల నుంచి అన్ని రేషన్‌షాపుల్లో పంపిణీ చేయడం జరిగింది. పోషక విలువలతో కూడిన బియ్యాన్ని సాధారణ బియ్యం మాదిరిగానే వంట చేసుకొని తప్పకుండా తినాలని సూచించారు. సాధారణ బియ్యం కంటే కొంత వైరైటీగా ఉండడంతో తెలియని ప్రజలు కల్తీ బియ్యంగా భావించారు. ఇలాంటి బలవర్ధకమైన బియ్యాన్ని పంపిణీ చేసే సమయంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అటు అధికారులు, ఇటు డీలర్లు విఫలం కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఐరన్, విటమిన్ బీ–12, ఫోలిక్ ఆమ్లం వంటి బలవర్ధక పదార్థాలు ఉంటాయన్నారు. సివిల్‌సప్లయ్ అధికారులు, ఇటు డీలర్లు ప్రజలకు అవగాహన కల్పించాలి.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం తప్పదు

● ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి



పాదయాత్రలో వినోద్‌తో వెంకటస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: నిరంకుశ, నియంతృత్వ పాలన సాగిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్‌కు రానున్న రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ప్రజలకు వివరించడానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ఘన్‌పూర్‌లో శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి గ్రామాల్లో చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన కత్తి వెంకటస్వామి మాడుతూ.. ప్రజలను మోసం చేసి బీఆర్‌ఎస్, బీజేపీ అధికారంలోకి వచ్చాయని, రాష్ట్రంలో రిజర్వాయర్లు, సాగునీరు తామే తెచ్చామని బీఆర్‌ఎస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, చేపూరి ప్రభాకర్, ఆదాం, థామస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్టిఫెడ్ బియ్యంపై అవగాహన

తరిగొప్పుల: ఫోర్టిఫైడ్ బియ్యంపై రేషన్ డీలర్లకు తహసీల్దార్ బొశెట్టి హరిప్రసాద్ శుక్రవారం అవగాహన కల్పించారు. తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం మే నెల నుంచి పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం ప్లాస్టిక్ బియ్యం కాదని రక్త హీనత నివారణకు ఐరన్ ఫోలిక్ ఆమ్లం, విటమిన్–బీతో పాటు 12 రకాల పోషకాలు ఉంటాయని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

రఘునాథపల్లి: స్థానిక ఎస్సైగా రఘుపతి శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసే ఎస్సై ఎన్.వీరేందర్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. జనగామ ఎస్సైగా పని చేసిన రఘుపతి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శిశువును పొట్టన పెట్టుకున్నారు

● స్వప్న ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యుల ధర్నా



ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

జనగామ: డాక్టర్ నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వంతో శిశువును పొట్టనపెట్టుకున్నారంటూ బాధిత కుటుంబ సభ్యులు పట్టణంలోని స్వప్న ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. ఇందుకు సంబంధించి బాధితులు, జేఏసీ నాయకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లింగాలఘణపురం మండలం నెల్లుట్లకు చెందిన ఆరునెలల గర్భవతి కొండ్ర సరితను శుక్రవారం ఉదయం స్వప్న ఆస్పత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ సమాచారం ద్వారా నర్సులు ట్రీట్‌మెంట్ చేయడంతో పిండం బయట పడింది. అప్పటికే శిశువు మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు జిల్లా జేఏసీ నాయకులతో కలిసి ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బిడ్డ ప్రాణం తీసిన ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆస్పత్రిపై చర్య తీసునే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. అనంతరం డీఎంహెచ్‌ఓ ప్రశాంత్‌కు ఫోన్ చేసి జరిగిన ఘటనపై కేసు నమోదు చేయడానికి సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆస్పత్రి డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ 20 రోజుల క్రితం చెకప్ కోసం రాగా.. పరీక్షలు చేసి గర్భసంచి సమస్య ఉందని చెప్పి అందుకు సంబంధించి ప్రాసెస్ చేసినట్లు పేర్కొన్నారు. నొప్పులతో శుక్రవారం ఆస్పత్రికి రాగా పేయిన్ తగ్గించేందుకు మాత్రమే ఇంజక్షన్ ఇచ్చామని, గర్భసంచి సమస్యతోనే పిండం బయట పడిందన్నారు. ఇందులో తమ తప్పు లేదని చెప్పారు. ఆందోళనలో మంగళ్లపల్లి రాజు, వెంపటి అజయ్, తుంగ కౌశిక్, కొండ ప్రవీణ్, పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనృసింహస్వామి విగ్రహప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠాపనలో శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజదేవానాథ జీయర్‌స్వామి

లింగాలఘణపురం: మండలంలోని బండ్లగూడెం బండగుట్ట లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానాథజీయర్‌స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీనృసింహస్వామి ధృవమూర్తి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ స్థానాచార్యులు సుదర్శనం తిరుమలాచార్యుల స్మృతిగా ఆయన మనువడు సుదర్శనం శ్రీనివాసాచార్యులు, కుటుంబ సభ్యులు ధృవమూర్తిని ప్రతిష్ఠించారు. అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని నియోజకవర్గంలోని ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని, పిల్లాపాపలు ఆయురా రోగ్యాలు, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో బండ్లగూడెం, లింగాలఘణపురం సర్పంచ్‌లు విజయకుమార్, విజ య్‌మనోహర్, ఆలయ సేవ సంఘం సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, దీపక్‌రెడ్డి, సింధు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించాలి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

చిల్పూరు: లింగంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్సీ కడియం కలెక్టర్ శివలింగయ్యకు సూచించారు. సర్పంచ్ ఏదునూరి రవీందర్ విజ్ఞప్తి మేరకు గ్రామస్తులతో కలిసి శుక్రవారం కడియం శ్రీహరి కలెక్టర్‌ను కలిశారు. గ్రామంలో మూడేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన బాతురూం బిల్లులు ఇప్పించాలని, 57 ఏళ్లు నిండిన వితంతువులకు పింఛన్ మంజూరు, ఎస్సీలకు అసైండ్ భూమి పట్టాలు ఇప్పించాలని ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్, సత్తయ్య, రచ్చ రవీందర్ తదితరులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

గ్రామీణ యువతకు శిక్షణ తరగతులు



కంప్యూటర్ శిక్షణ పొందిన యువతీ యువకులతో డాక్టర్ కేఎం.జాన్ దంపతులు

తరిగొప్పుల: గ్రామీణ ప్రాంతాల్లో మధ్యతరగతి మహిళలు, యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆగాపే ఇంటర్ ఫేయిత్ మినిస్ట్రీస్ జనగామ ఆధ్వర్యంలో పలు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని సంస్థ నిర్వాహకుల దంపతులు డాక్టర్ కేఎం జాన్, జయమణి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గత 3 నెలలుగా మహిళలు టైలరింగ్, యువతీ యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణలో పాల్గొన్న వారికి స్థానిక సేయింట్ మేరి లూయిస్ ఆస్పత్రి ప్రాంగణంలో నైపుణ్య ధృవీకరణ పత్రాలతో పాటు కుట్టుమిషన్లను శుక్రవారం అందజేశారు. అనంతరం కేఎం జాన్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు అవగాహన లేకపోవడంతో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించలేకపోతున్నారన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలో 200 మంది మహిళలకు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టన్ కళాశాల ప్రిన్సిపాల్ ఈజ్రా, సిబ్బంది వెలంగిణి, దామెర జీవరత్నం పాల్గొన్నారు.

వీఆర్‌ఏల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



జనగామ రూరల్ : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌ఏల సంఘం నాయకులు

పాలకుర్తి/కొడకండ్ల/బచ్చన్నపేట/జనగామ రూరల్ : గతంలో వీఆర్‌ఏలకు చెల్లించిన వేతనాలు పెండింగ్‌లో పెట్టారని వెంటనే వాటిని చెల్లించాలని కోరుతూ ఆయా మండల తహసీల్దార్లకు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలో వీఆర్‌ఏలు తమ సమస్యలు, పెండింగ్ వేతనం పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేశారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని స్టేషన్ ఘన్‌పూర్ వీఓఏ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, గౌరవ అధ్యక్షులు వడ్లకొండ చిరంజీవి డిమాండ్ చేశారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కో రుతూ శనివారం నుంచి చేపట్టనున్న నిరవధిక స మ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును డివిజన్ కేంద్రంలో ఐకేపీ డీపీఎం వరలక్ష్మికి శుక్రవారం అందజేశారు.

దేవరుప్పుల : వీఓఎలకు కనీస వేతన చట్ట అమలు చేయాలని వీఓఎల సంఘం ప్రతినిధి వై.సులోచన తెలిపారు. శుక్రవారం స్థానిక చందన మండల సమాఖ్య కార్యవర్గం, ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డికి నేటి నుంచి సమ్మెకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఓఎల సంఘం ప్రతినిధులు చంద్రకళ, ఆస్మా, దొడ్డి భిక్షపతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



జఫర్‌గఢ్: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ నేతృత్వంలో పార్టీ జిల్లా కార్యాలయంలో దశమంతరెడ్డి సమక్షంలో బీజేపీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదన్నారు.

అక్కరాజుపల్లిలో పోలీస్ కళాజాతా

తరిగొప్పుల : పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలను మెరుగుపరుచేందుకు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళాజాతా చేపట్టడం జరుగుతుందని సీఐ నాగబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కరాజుపల్లిలో సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్ ఆధ్వర్యాన కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాలు, 100 డెయిల్, బాలకార్మిక చట్టాలు, మహిళా చట్టాలు, గుడుంబా, గంజాయి వినియోగంతో కలిగే అనార్థాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: జఫర్‌గడ్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రజల బతుకులు మార్చేందుకు నిర్వహించే సీపీఐ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

బైక్‌లు ఢీ.. ముగ్గురికి గాయాలు

చిల్పూరు: మండలంలోని రాజవరం ప్రభుత్వ పాఠశాల ఎదురుగా శుక్రవారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్సై బొల్లం వినయ్ కుమార్ కథనం ప్రకారం హనుమకొండకు చెందిన ఎర్రం చంద్రమౌళి అతని భార్య రాధిక చిల్పూరు మండలం వెంకటాద్రిపేటకు బైక్‌పై బయలు దేరారు. పాఠశాల ఎదురుగా వరంగల్ మట్టెవాడకు చెందిన నాగామృత్ ఒక్కసారిగా బైక్ స్టార్ట్ చేసి తిప్పడంతో వారి వాహనానికి ఢీకొనగా కింద పడడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

టెంట్ సామగ్రి చోరీ

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ఎడ్ల మల్లేష్ వ్యవసాయ క్షేత్రంలో దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా వేసిన టెంట్లు, సైడ్‌వాల్స్, కూల్ వాటర్ క్యాన్లు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మల్లేష్ గురువారం సబ్‌స్టేషన్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కోసం రౌండ్ టెంట్, మూడు సైడ్‌వాల్స్, నాలుగు కూల్ వాటర్ క్యాన్లు వేశారు. విందు ముగిశాక శుక్రవారం రాత్రి బంధువులు, కుటుంబ సభ్యులతో ఇంటికి చేరారు. శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా టెంట్లు, సైడ్‌వాల్స్, క్యాన్లు లేక పోవడంతో దొంగలించినట్లు గుర్తించి ఆందోళనకు గురయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి విచారణ చేపట్టారు. దుండగులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు మల్లేష్ కోరుతున్నారు.

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన ఏడవెల్లి

చిల్పూరు: జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏడవెల్లి కృష్ణారెడ్డి శుక్రవారం రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ స్టేడియం సమీపంలోని బషీర్‌బాగ్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కేంద్ర నూతన గ్రంథాలయ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన కృష్ణారెడ్డి రాష్ట్ర చైర్మన్‌ను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకై కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

స్టేషన్‌ఘన్‌పూర్ : వానాకాలం సాగుకోసం స్థానిక ఆగ్రోస్ కేంద్రంలో సబ్సిడీలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీలుగ విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావాల్సిన రైతులు ఏఈఓలను సంప్రదించాలన్నారు.

ఫౌండేషన్ సేవలు విస్తరింపచేస్తాం

బచ్చన్నపేట : పేద ప్రజలకు వాస్విక్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తరింపచేస్తామని ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం కేంద్రమంత్రి అశ్విన్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్ముందు మరిన్ని సేవలను పేదలకు అందించాలని మంత్రి కోరినట్లు తెలిపారు. కలిసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు పలువురు ఉన్నారు.

15 నుంచి సీఎం కప్ పోటీలు

చిల్పూరు: ఈనెల 15 నుంచి 17 వరకు స్పోర్ట్ అథారిటీ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలను మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం క్రీడల స్థలాన్ని పరిశీలించారు. క్రీడలను 15న ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తామన్నారు. ఇందులో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలు ఉంటాయన్నారు. గెలిచిన వారు 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఎంపికవుతారని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ విమల, ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి, పీడీ సుక్కమ్మ, సూపరింటెండెంట్ కృష్ణ, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు




నర్మెట: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం హన్మకొండలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి అఖండ విజయాన్ని పొందాలని ఎమ్మెల్సీ వారికి సూచించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో న్యాయవాది రెడ్డబోయిన రాజు, గుడికందుల నరహరి, ఎల్లబోయిన నరేష్, హెండిగ హరికృష్ణ, పేరబోయిన శ్రీధర్, నరేష్, మొగిలి నవీన్, శ్రీకాంత్, కాల్వ శ్రీకాంత్, రాజు, ఉదయ్, అరవింద్, బాలస్వామి, వినోద్, మహేందర్, రాజు ఉన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరులో మాటూరు సోమయ్య, ధర్మాపురంలో భాస్కర్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కిందపడగా క్షతగాత్రుడైన ఆయన వైద్యచికిత్స నిమిత్తం కల్లుగీత కార్పొరేషన్ కింద రూ.15 వేలు బీసీ వెల్ఫేర్ అధికారి కిరణ్, చింత యాకయ్య అందించారు. ఆయన వెంట కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్య ఉన్నారు.

మండలంలోని గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు నరేష్ –నవ్య కూతురు మృతి పొందగా బీఆర్ఎస్ మండల నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు.

కనకదుర్గమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.45,070 వచ్చినట్లు వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయం నూతనంగా నిర్మాణం చేపట్టి ఏప్రిల్ 30 నుంచి ఈనెల 5 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించారు. కాగా అమ్మవారి తిరుగువారం పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించగా జెడ్పీటీసీ మారపాక రవి, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారి కానుకలైన జాకెట్ ముక్కలు, ఓడి బి య్యం, చీరెలను వేలం నిర్వహించారు. వేలం ద్వారా రూ.6500, హుండీ ద్వారా రూ.40,070 మొత్తం రూ.51,570 ఆదాయం వచ్చినట్లు చల్లా సుధీర్‌రెడ్డి తెలిపారు.